

# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY

Accredited by NAAC With 'A++' Grade

ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in

aulooksvizag2019@gmail.com

ఫోన్: 0891-2844000

DECEMBER 24 - 30, 2023

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. M.James Stephen

సంపుటి : 2 | సంచిక : 98 | పేజీలు : 4


### గవర్నర్‌ను కలిసిన

## ఇన్‌ఛార్జ్ వీసీ, రిజిస్ట్రార్



**ఏయూ న్యూస్, డిసెంబర్:** రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీరిని ఏయూ ఇన్‌ఛార్జ్ వీసీ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ మర్యాదపూర్వకంగా కలిశారు. పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఇటీవల గవర్నర్ నగరానికి విచ్చేశారు. ఇందులో భాగంగా వికసిత్ భారత్ సంకల్ప్‌యాత్ర కార్యక్రమం జీవీఎంసీ ఆధ్వర్యంలో ఏయూలోని కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరిగతింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఏయూకు విచ్చేసిన గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీరిను ఇన్‌ఛార్జ్ వీసీ, రిజిస్ట్రార్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

### సమాజ విజ్ఞానానికి

## మేధస్సును వేదికగా నిలపాలి



**ఏయూ న్యూస్, డిసెంబర్:** సహజ విజ్ఞానానికి యువత వారి మేధస్సును వేదికగా నిలపాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ అన్నారు. ఏయూ బయోకెమిస్ట్రీ విభాగంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ కార్యశాల 'బయోకెమిక2కె 23' ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి రిజిస్ట్రార్ మాట్లాడుతూ విద్యార్థులు తమ శక్తిని, కాలాన్ని, వనరులను సమర్ధవంతంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుగుణంగా సామర్థ్యాలను పెంచుకుంటూ చదువు, విజ్ఞానం, ఆవిష్కరణల్లో సత్తా చాటాలన్నారు. ప్రపంచ వ్యాప్త గుర్తింపే లక్ష్యంగా ఆవిష్కరణలు దిశగా యువత కృషి చేయాలన్నారు. తరగతి గది బోధనకు భిన్నంగా నిలచే విధంగా ఈ రెండు రోజుల కార్యశాలలో విద్యార్థులకు, పరిశోధకులకు నూతన విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. నూతన జ్ఞానాన్ని పొందడానికి, నైపుణ్యాలను పెంచుకోవడంలో నిపుణుల సూచనలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యశాల కన్వీనర్ ఆచార్య టి.రాఘవరావు మాట్లాడుతూ కెరియర్‌ను మలచుకోవడానికి, ప్రయోగాత్మకంగా మరింత ప్రగతి సాధించడానికి ఇటువంటి వర్క్‌షాప్‌లు ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. ప్రయోగశాలల నైపుణ్యాలను పెంచే విధంగా ఈ వర్క్‌షాప్‌ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ, బయోకెమిస్ట్రీ విభాగాధిపతి ఆచార్య పి.సుభాషిణి దేవి, హై మీడియా ప్రతినిధి జి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులు, పరిశోధకులకు సర్టిఫీకేట్లు ప్రధానం చేశారు.


## పరీక్ష కేంద్రాల పరిశీలన



**ఏయూ న్యూస్, డిసెంబర్:** ఆంధ్రవిశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాల పరిధిలో జరుగుతున్న మూడవ సెమిష్టర్ పరీక్షలను ఏయూ ఇంచార్జి వీసీ ఆచార్య కె.సమత ఈరోజు ఉదయం పరిశీలించారు. పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి, పరీక్షలు జరుగు తున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం పట్ల అధికారులను అభినందించారు. కార్యక్రమంలో ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సాల్మన్ బెన్నీ, డాక్టర్ రాజమాణిక్యం తదితరులు ఉన్నారు.

## యూత్ ఫెస్ట్ ఏర్పాట్లు పరిశీలన

**ఏయూ న్యూస్, డిసెంబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సౌత్ జోన్ యూత్ ఫెస్ట్ 2024 ఏర్పాట్లును ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్ పరిశీలించారు. యూత్ ఫెస్ట్ నిర్వహణకు నాల్గు వేదికలు ఖరారు చేసారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఈ నెల 3న ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి యూత్ ఫెస్ట్ గురించి తెలియ జేయడం జరుగుతుందన్నారు. ఏయూ స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ ఆచార్య ఎన్.ఎ విజయ మోహన్, వ్యయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి, ఆచార్య యుగంధర్, తదితర అచార్యులు పరిశోధకులు పాల్గొన్నారు.



## ఆంగ్ల భాషా విజ్ఞానంపై పుస్తక ఆవిష్కరణ



**ఏయూ న్యూస్, డిసెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగ అధ్యాపకుడు డాక్టర్ ఎన్.రవి విన్సెంట్ రచించిన ఇంగ్లిష్ ఫ్రేసల్ వెర్బ్స్ విత్ సూపర్ ఈజీ ఎగ్జాంపుల్స్ పుస్తకాన్ని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ ఆవిష్కరించారు. ఇటీవల ఆయని కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఆంగ్ల పదజాలం, క్రియలు ఆంగ్ల భాషను మరింత సుసంపన్నం, సులభతరం చేసేవిధంగా చేయడానికి ఈ పుస్తకం ఉపకరిస్తుందని, ఆంగ్ల భాషను నేర్చుకుని, సమర్ధవంతంగా కమ్యూనికేషన్ చేయడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆంగ్ల భాష ప్రావీణ్యం పొందాలనుకునేవారికి అర్థవంతమైన విజ్ఞానాన్ని అందించడానికి ఇంగ్లీష్ పదాల అర్థాలను, వినియోగాన్ని తెలియపరచడానికి, వివిధ సందర్భాలలో ఆంగ్ల పదజాలాలను ఏ విధంగా ఉపయోగించాలో తెలుసుకోవడానికి ఈ పుస్తకం ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సాల్మన్ బెన్నీ, రీసెర్చ్-డెవలప్మెంట్ డీన్ ఆచార్య కె.బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ కలయిక



**ఏయూ న్యూస్, డిసెంబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో 1963-66 సంవత్సరంలో డిగ్రీ(స్పెషల్) చదివిన పలువురు పూర్వ విద్యార్థులు ఈ రోజు వర్సిటీని సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య కె.సమతను కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. తాము 60 సంవత్సరాల క్రితం ఏయూలో చదువుకున్నామని, తాము చదువుకున్న వర్సిటీని సందర్శించడం తమకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆచార్య పి.రాజగణపతి, ఆచార్య వి. విశ్వనాథమం,ఆచార్య పి.శశిభూషణ రావు, జి.వి.వి స్వామి, వి.జ్వాల ప్రసాద్, పి.సూర్య భగవాన్, కె.వి రామరాజు, జి. శ్రీహరి రావు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకలకు ఏయూ విద్యార్థుల ఎంపిక

**ఏయూ న్యూస్, డిసెంబర్:** దేశ రాజధాని న్యూఢిల్లీలో ఎ నిర్వహించే గణతంత్ర వేడుకల పరేడ్లో ఏయూ జాతీయ సేవా పథకం తరపున పాల్గొనడానికి ఇద్దరు వలంటీర్లు ఎంపికైనట్లు వర్సిటీ ఎన్ఎస్ ఎ ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఎస్. హరనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏయూ పరిధిలోని సెయింట్ జోసఫ్ కళాశాలకు చెందిన కె.కేదార్శ్రీ, ఎంఆర్ కళాశాలకు చెందిన ఎస్.కల్యాణి ఎంపిక య్యారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పది మంది విద్యార్థులు ఎంపిక కాగా.. వారిలో ఇద్దరు ఏయూ విద్యార్థులు కావడం గమనార్హం వీరు జనవరి 1 నుంచి నెల రోజుల పాటు ఢిల్లీలో జరిగే ప్రత్యేక శిక్షణ, వివిధ కార్య క్రమాల్లో పాల్గొననున్నారు.

## ఈ వారం డాక్టరేట్లు

### రమాదేవికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, డిసెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి సిరిసొల్ల రమాదేవికి డాక్టరేట్ లభించింది. ఏయూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో 'వీఎల్ఎస్ఐ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ఎన్ఓసీ డిజైన్ విత్ సీడీఎంఏ అండ్ హైబ్రీడ్ సీడీఎంఏ టెక్నిక్స్' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ ఇన్‌ఛార్జ్ వీసీ ఆచార్య కె.సమత చేతుల మీదగా రమాదేవి వీసీ కార్యాలయంలో ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య సత్యఅనురాధ, ఆచార్య అరుణల పర్యవేక్షణలో రమాదేవి పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు రమాదేవికి అభినందనలు తెలియజేశారు.

### నివేదితా నహక్‌కి డాక్టరేట్



**ఏయూ న్యూస్, డిసెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి నివేదితా నహక్‌కు డాక్టరేట్ లభించింది. ఏయూ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్‌లో "టాలెంట్ మేనేజ్‌మెంట్ ప్రాక్టీసెస్ అండ్ ఇట్స్ ఇంఫాక్ట్ ఆన్ ఆర్గనైజేషనల్ ఎఫెక్టివినెస్ - ఏ కేస్ స్టడీ ఆన్ ద ఎక్జికుటీవ్స్ స్పెర్‌స్పెక్టివ్ ఇన్ రాష్ట్రీయ ఇస్పాట్ నిఘామ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) విశాఖపట్నం" అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ ఇన్‌ఛార్జ్ వీసీ ఆచార్య కె.సమత చేతుల మీదగా నివేదితా నహక్ వీసీ కార్యాలయంలో ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య జాలాది రవి పర్యవేక్షణలో నివేదితా పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు నివేదితాకు అభినందనలు తెలియజేశారు.

## ఎత్నిక్ డే వేడుకలో దుమ్మురేపిన విద్యార్థులు









**ఏయూ న్యూస్, డిసెంబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగంలో ఇటీవల ఎత్నిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులు ధరించిన విద్యార్థులు వివిధ కార్యక్రమాలలో భాగస్వాములయ్యారు. .సరదా ఆటలు, పాటలతో దుమ్మురేపారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థిని విద్యార్థులు పోటీపడుతూ నృత్యాలతో సందడి చేసారు. ఈ కార్యక్రమానికి ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణరావు, ఏయూ పూర్వ ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి, టిసిఎస్ సంస్థ ప్రతినిధులు రిచర్డ్ కింగ్, పర్వీన్ అహ్మద్‌లు అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలపై అవగాహనతో పాటు దిశనిర్దేశం చేశారు. ఈ వేడుకలను సిఎస్ఈ విభాగాధిపతి ఆచార్య కె.వెంకటరావు పర్యవేక్షించారు.









Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422